Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
www.tmedia.net.in
10 ANNIVERSARY Celebration
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 96
పేజీలు : 3
బుధవారం, డిసెంబర్ 10, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# కేఎంసీలో అక్రమాలు

## ఆ రెండు విభాగాలు కీలకం

- రూ.కోట్లలో నష్టం



| | |
|---|---|
| PTIN(Property Tax Identification Number) | 1106012298 |
| Owner Name | Gurram Gurram Venkateswarlu Textiles Private (Director) Suman Kumar |
| House Number | 10-4-132 |
| Amount Paid (Excluding PG Charges) | 633 (Rs) |
| Transaction Date | 28-Apr-2025 |
| Locality Name | Mamilla Gudem |
| Balance Amount | -- (Rs) |
| Mode Of Payment | Cash |
| Payment Period From | 01-APR-2025 |
| Payment Period To | 31-MAR-2026 |
| Rebate Percentage | 5 % |
| Rebate(Saved) Amount | 33 (Rs) |
| Transaction Status | SUCCESS |
| QR Code | |

*It is a computerized Receipt, signature not required.

**టి మీడియా, డిసెంబర్ 9,ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి :**

**ఒక వైపుమంత్రి తుమ్మల ఖమ్మం ను మహానగరాలు సరసన నిలిపే ప్రయత్నం చేస్తుండగా, మరోవైపు అక్రమార్కులు మున్సిపల్ ని లూటి చేసే పనిలో నిమగ్నం అయ్యారు.కోట్ల రూపాయలు అవినీతికి తెరలలేపారు. బడా బాబులుకు రాయితీ లు పేదలకు పంగనామాలు అన్న చందంగా వ్యవహారిస్తున్నారు. సంవత్సరం అంతా ఎదురు చూసి, ప్రతి ఏటా ఏప్రిల్ లోనే పన్ను రివిజన్ ఆదికూడా ఏదైనా పిర్యాదు/కథనం ఉంటేనే కదులుతారు. ఎవరైనా ఎక్కడ అయినా ఎట్లా అయినా నిర్మాణం చేసుకోవచ్చు. అడ్వటైజ్ మేంట్ బోర్డు లు ఇష్ట రితిన పెట్టుకోవచ్చు.కాక పోతే ముందు చెప్పటం,చేయ్యి తడపడం లాంటి వి ఉంటాయి.నగరం నడి బొడ్డున ఎటువంటి ప్రమాద రక్షణ చర్యలు లేకుండ క్వారీ లు నడుపుకొన్న పట్టించు కోరు.**



పిర్యాదు ఇస్తే ఇచ్చినవారివివరాలు,పిర్యాదు కాపీ అన్ని అవతలి వారికీ చేరి పోతాయి. మున్సిపల్ అత్యంత కీలక విభాగాలు అయిన "రెవిన్యూ",టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న తంతు మూలంగా కోట్ల రూపాయలు మున్సిపాల్టి ఆదాయం గండి పడుతుండ గ లక్షలు రూపాయిలు సహక రించిన వారి జేబుల్లో కి పోతున్నాయి అన్న ఆరోపణ లు ఉన్నాయి. ఖమ్మం మున్సిపల్ లో చోటు చేసుకుంటున్న ఈ దందా వెనక పెద్ద వ్యూహమే ఉంది. ఖజానాకు నష్టం చేస్తూ అంతకుమించిన డబ్బుతో అవినీతి పరులు జేబులు నింపుకుంటున్నారు. ఆ రకంగా 2023-25 ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్ల మేర నష్టం వాటిల్లిందనేది అనదికారఅంచనా..అక్రమాలు పై టి మీడియా సీరియల్ కధనాలు..

**అనేలలోనే ఎందుకంటే?**

ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలై తర్వాతి సంవత్సరం మార్చి 31తో ముగుస్తుంది. మధ్యలోని మొదటి ఆరు నెలల్లో ఆస్తి పన్ను మదింపు జరిగితే ఏడాది మొత్తానికి, చివరి ఆరు నెలల్లో ఇంటి నంబరు జారీ అయితే అర్ధ సంవత్సరానికి పన్ను కట్టాలి. అధికారులు తలచుకుంటే పాత భవనాలకు మూడున్నర సంవత్సరాల కాలానికి కూడా యజమానితో పన్ను కట్టించవచ్చు. ఆ అధికారాన్ని ఉపయోగించి కొందరు అధికారులు యజమానులను భయపెడుతున్నారు.మూడున్నరేళ్ల పన్ను నుంచి ఉపశమనం కల్పిస్తామని, రాబోయేఆర్థిక లేదా ఆపై సంవత్సరంలో పన్ను కట్టేలా దరఖాస్తును ఆమోదిస్తామంటూ దందా చేస్తున్నారు. సంవత్సరం పొడవునా అలాంటి

మిగతా 2లో




# ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టి మీడియా డిసెంబర్ 9 ,ఖమ్మం** :జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల పరిధిలోని 192 గ్రామ పంచాయతీ ల్లో 20 ఏకగ్రీవం కాగా, 172 గ్రామ పంచాయతీల సర్పంచులకు ఎన్నికలు జరగనుండగా, 1740 వార్డులకు గాను 2 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 323 వార్డులు ఏకగ్రీవం కాగా, 1415 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 2 లక్షల 41 వేల 137 మంది తమ ఓటు హక్కును వినియోగించు కుంటారని, ఇందులో ఒక లక్షా 16 వేల 384 మంది పురుష ఓటర్లు, లక్షా 24 వేల 743 మంది మహిళలు, ఇతరులు 10 మంది ఉన్నారని తెలిపారు. మొదటి దశ 192 గ్రామ పంచాయతీల్లో 20 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినట్లు, 172 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ఎన్నిక కొరకు 488 మంది బరిలో ఉన్నారని, 1740 వార్డులలో 2 వార్డులలో నామినేషన్లు దాఖలు కాలేదని, 323 వార్డులు ఏకగ్రీవం కాగా, 1415 వార్డులలో 3424 మంది పోటీలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 2089 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉంచామని, 1899 పోలింగ్ అధికారులు, 2321 ఇతర పోలింగ్ అధికారులు నియమించామని, 7 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 7 రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, కౌంటింగ్ కేంద్రాలకు అన్ని ఏర్పాట్లు



చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో 36 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి, 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, 162 సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశాంత, స్వేఛ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర? సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోక్సో కేసులో 20 సంవత్సరముల జైలు శిక్ష

**టి మీడియా డిసెంబర్ 9 ,కొత్తగూడెం లీగల్**

పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరములు కఠిన కారాగార శిక్ష మరియు 15 వేల రూపాయలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫుల్ అడిషనల్ చార్జ్ ఫోక్సో స్పెషల్ జడ్జ్.)ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలాఉన్నాయి. టేకులపల్లి మండలం, శంభుని గూడెం కు చెందిన యువతి తన ఫిర్యాదులో తన మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన కుంపటి ప్రవీణ్ కుమార్ 2022/10/23 వ తేదీన తీసుకొని వెళ్లి అఘాయిత్యం చేయగా అట్టి విషయం పైన టేకులపల్లి పోలీస్ వారికి 2022/10/28 న ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . శ్రీనివాస్ కేసు నమోదు చేసుకోగ, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఎస్. వి. రమణ మూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. కుంపటి ప్రవీణ్ కుమార్ పై నేరం రుజువు కాగా, భారత శిక్షాస్మృతి 376 ప్రకారము మరియు ఫోక్సొ చట్ట%శ% లోని సెక్షన్లు 5 రెడ్విత్ 6 ప్రకారం, ఇరువది సంవత్సరములు కఠిన కారగార శిక్ష, రూ .15,000/- రూపాయల జరిమానా , జరిమానా చెల్లించనీ యెడల మరో ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు, మరియు బాధితురాలికి ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సీ. ఎల్.వీరాలాల్ లు సహకరించారు.

# మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ జితేష్ వి.పాటిల్
- 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు

**టి మీడియా డిసెంబర్ 9 , కొత్తగూడెం**

గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్, ఎస్పీలు, జిల్లా ఎన్నికల పరిశీలకులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామగ్రిని ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేసి తగు సూచనలు చేయాలన్నారు. ఈ నెల 11న ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతం నివేదికను టీ పోల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రీసైడింగ్ అధికారులకు రిటర్నింగ్, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్‌లు, ఇతర సిబ్బంది సహకరించాలన్నారు. మొదటి విడత ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఓటర్లకు సకాలంలో పోలింగ్ స్లిప్స్ అందజేయాలన్నారు. మరో రెండు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో కొన్ని గ్రీన్ పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.



ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపహాడ్, భద్రాచలం, పినపాక, చర్ల, కరకుగూడెం మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం 1,428 పోలింగ్ స్టేషన్లు, 1,713 మంది పోలింగ్ అధికారులు, 2,295 మంది సిబ్బంది నియమించారని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఐడిఓసి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తిచేసి, అవసరమైన అన్ని సామగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు తెలిపారు. భద్రాచలం-సారపాక వంటి ప్రధాన పంచాయతీల్లో బ్యాలెట్ బాక్సుల రవాణా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు లెక్కింపును ప్రారంభించి సాయంత్రంలోపు ఫలితాలు ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, డిపిఓ సుధీర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కు భారీ బందోబస్త్

- 2 వేల మంది పోలీసులతో నిఘా
- క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ బలగాలు
- 953 కేసుల్లో 6403 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**టి మీడియా డిసెంబర్ 9 , ఖమ్మం**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో రెండు వేల మందితో భారీగా పోలీసు భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధివిధానాలపై దిశానిర్దేశం చేశామని, పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్‌కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇప్పటికే మండలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సాయుధ పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు, 5 ఎఫ్ఎస్టీ బృందాలు, 15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని, డబ్బు, మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే 953 బైండోవర్ కేసుల్లో 6403 మందిని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచామని పేర్కొన్నారు. జిల్లాలో జరిగే మూడు విడతల పోలింగ్‌లో 184 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని, గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. పోలింగ్ రోజున ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తామని, జిల్లా కేంద్రంలో స్పెషల్ బ్రాంచి, ఇతర సిబ్బందితో 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 16 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి తనిఖీ కేంద్రం



వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం ఉంటుందన్నారు. గ్రామాల్లో అనధికారిక మద్యం నిల్వలు ఏర్పాటు చేసుకున్న మద్యం గొలుసు దుకాణాలపై దాడులు చేసి 12 లక్షల విలువ చేసే 1200 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.

జిల్లాలో తుపాకులు కలిగిన 86 మంది ఆయుధాలను జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో అప్పగించారని తెలిపారు. 207 మంది రౌడీ షీటర్లు 1100 మంది ట్రబుల్ మంగర్స్ పాతనేరస్తులు కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికలు జరిగే డివిజన్లలో ఇద్దరు ఏసీపీ స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించామని అన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలలో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం గ్రామాల వారీగా భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**గ్రామ పంచాయతీ పోలింగ్ కు పోలీస్ బందోబస్త్**

అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, వసుంధర యాదవ్, శ్రీనివాసులు, మహేష్,
సాంబరాజు,సత్యనారాయణ, సర్వర్, సుశీల్ సింగ్, నర్సయ్య తో పాటు సిఐలు, ఆర్ ఐలు, ఎస్సై లు పోలీస్, హొంగార్డ్ సిబ్బంది మొత్తం 2000 మంది బందోబస్తే లో పాల్గొన్నారు.

## కేఎంసీలో అక్రమాలు

దరఖాస్తులను సేకరించి ఏప్రిల్ నెలలో ఆమోదిస్తున్నారు. వాటన్నింటిపై విచారణ జరిపితే గూగుల్ ?ఎర్త్ పటాల్లో ఆయా భవనాలు ఎప్పుడు నిర్మించారనే వివరాలను పరిశీలిస్తే రూ.100 కోట్లకు పైగా అవినీతి వెలుగులోకి వస్తుందని అంచనా.

**కా(ళ్ల)ల్లా" కి కేఎంసీ కీ దాసోహం**

కార్పొరేషన్ లో మరో రు కోట్లు విలువ చేసే ఖహాని బైటకు వచ్చింది. అత్యంత రద్దీ ప్రాంతం అయిన స్టేషన్ రోడ్ లో నిర్మితం అయిన ఆయుదు అంతస్థు ల విలాస వంత మైన కాల్ల భవనం కు రు 549లు పన్నుగ రికార్డు ల్లో పేర్కొని యజిమానికి కేఎంసీని దాస్వో హం చేసారు. ఇటీవల వరకు ఫంక్షన్ హాలు అని అక్కడ బోర్డు పెట్టారు.ఇప్పుడు ప్రవైట్ స్కూల్ నిర్వాహణకిఇచ్చేసారు.స్కూల్ జోన్ అని బోర్డు పెట్టారు.మున్సి పల్ రికార్డ్ ప్రకారం
స్టేషన్ రోడ్ లో ఉన్న ఈ అయిదు అంత స్థుల నిర్మాణం ఇంటి నెంబర్ ఖమ్మం మున్సి పల్ రికార్డు ల ప్రకారం 9-1-163,పిటి ఐ నెంబర్1106002256,కాల్లా పాపారావు (తండ్రి పేరు ఇతర వివరాలు లేవు )అనే పేరు ఉంది. నివాస గ ృహం గ పేర్కొన్నారు. పన్ను 6నెలల కు రు 549లు గ చూపారు. 2025-2026 ఆర్థిక ఏడాది కి కూడా ఏప్రియల్ 9 న పాపారావు యూపీ ఐ ద్వారా చెల్లించారు. ప్రక్కనే ఉంది అని చెప్ప బడుతున్న (బహిరంగ ప్రదేశం)ఇంటి నెంబర్9-1-164,కాల్లభాస్కర్ రావు యజీమానిగా (పి టీఐనెంబర్-1106002287),నివాసం,ఇంటి పన్ను రు 995 లు ఆరు నెలల కు ఉంది.
-మామిళ్ల గూడెం లోని గుర్రం వెంకటేశ్వర్లు టెక్స్ టైల్స్ రెండు ఇంటి నెంబర్ లు ఉన్నాయి. అక్కడ 5 అంతస్టు ల రెండు నిర్మాణం లు ఉన్నాయి మున్సిపల్ రికార్డులు ప్రకారం అందులో ఒకటి (10-4-131)నివాసం.
-ఇంటి నెంబర్ 10-2-30 (పిటి ఐ :1106005617)జి ం5 ప్రస్తుతం హాస్పటల్ ఉంది.ఇటీవల దాకా వెలసిటి జూనియర్ కళాశాల నడిచింది.మున్సిపల్ రికార్డు ల్లో నివాసం గ ఉన్న ఈ నిర్మాణం ఏడాదిఆస్థిపన్నురు1138లు.
-వైరా రోడ్ లోని 8-2-156/2 (మువ్వ రోహిత్ భవ్య శృతి) మిక్సడ్ అని మున్సిపల్ రికార్డు ల్లో ఉంది.ఏడాది పన్ను రు 1118లు మాత్రమే.
-ఇంటి నెంబర్ 9-11-106/2(రాయపూడి అనిత)కమాన్ బజారు,రావి చెట్టు సమీపం లో ఉంది.మున్సిపల్ రికార్డు లు ప్రకారం నాన్ రెసిడెన్సియల్ పన్ను ఏడాదికి
రు 552 లు మాత్రమే.
ఇటువంటి వి అనేకం ఉన్నాయి. రెవిన్యూ విభాగం లోని ఇటువంటి విచిత్రాలు అనేకం.(టౌన్ ప్లానింగ్ పరిధి లోని ప్రకటన బోర్డు ల వ్యవహారం మరో కథనం లో )

# తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- ఎస్పీ రోహిత్ రాజు

**టి మీడియా డిసెంబర్ 9 , కొత్తగూడెం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి విడతలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. 1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-157, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-24, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-16, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-590లను గుర్తించినట్లు తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.



## సర్కిల్ పోలీస్ ఫ్లాగ్ మార్చ్

**టి మీడియా డిసెంబర్ 9 ఇనుగుర్తి/ నెల్లికుదురు:**స్థానిక సంస్థల ఎన్నికల పురస్కరించుకొని ఎస్పి శబరి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం, నెల్లికుదురు మండలం ఆలేరులోసర్కిల్ ఫోర్స్ క్యూ ఆర్ టి మంగళవారం ఫ్లాగ్ మార్చి నిర్వహించారు.ఈ సందఠరేగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ సమస్య ఆత్మక గ్రామాలలోని ప్రజలలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్, నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు, కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలేరు అభివృద్ధికి సత్యనారాయణను గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

**టి మీడియా, డిసెంబర్ 9 ,నెల్లికుదురు:**మండలంలోని ఆలేరు గ్రామం అభివ ృద్ధి కోసం బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థి నిష్కళంక వ్యక్తిత్వం కలిగిన శ్రీరాం సత్యనారాయణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆలేరులో సత్యనారాయణ తో పాటు ఆ పార్టీ బలపరిచిన వార్డు సభ్యుల గెలుపు కోసం మంగళవారం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కెసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను అన్ని విధాలుగా అభివ ృద్ధి చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివ ృద్ధికి ఏమాత్రం క ృషి చేయలేదన్నారు. అభివ ృద్ధి సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. గ్రామాభివ ృద్ధి కోసం నిరంతరం పరితపించే వ్యక్తి సత్యనారాయణ కు సర్పంచ్ గా అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే 5సం.ల పాటు మీ వెన్నంటి ఉంటాడన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాసరెడ్డి,నారాయణరెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్వతంత్రంగా వేయండి..

### - అభ్యర్థి వెంకన్న పిలుపు

**టి మీడియా, డిసెంబర్ 9 ,నెల్లికుదురు:**ఓటు పైనే గ్రామ భవిష్యత్తు 5సం.రాల పాటు ఆధారపడి ఉంటుందని స్వతంత్ర నిర?యంతో ఓటు వేయాలని మండల కేంద్రం నెల్లికుదురు సర్పంచి స్వతంత్ర అభ్యర్థి ఆకుల వెంకన్న ఓటర్లకు పిలుపునిచ్చారు. చివరి రోజు మంగళవారం ఆయన ఇల్లిల్లు తిరుగుతూ ప్రజలకు ఇష్టపడి నిస్వార్థంగా సేవ చేయడం కోసం ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముందుకు వచ్చానని ఆశీర్వదించి తన ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు.ప్రజోపయోగకరమైన మేనిఫెస్టోతో ఎన్నికల బరిలో దిగానని గెలిపిస్తే ప్రతి అంశాన్ని పరిష్కరిస్తూ అభివ ృద్ధి చేసే బాధ్యత నాది అని చెప్పారు.ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీ వ్యవహరించే తనపై విశ్వాసం ఉంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# యస్‌బిఐటిలో రెండు రోజుల హ్యాకథాన్

**టి మీడియా,డిసెంబర్ 9, ఖమ్మం:**
రేపటి సమస్యలకు నేడే పరిష్కారం కనుగొనడం హ్యాకథాన్ లక్ష్యం అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల క ృష? తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన రెండు రోజుల అంతర్గత హ్యాకథాన్ కు ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు. హాజరైన విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆలోచనలను కోడ్ రూపంలోకి మార్చడంలో హ్యాకథాన్ ఉపయోగపడుతుందని తెలిపారు. మొదటి సంవత్సరంలోనే విద్యార్థులు ఐడియాథాన్, హ్యాకథాన్ వంటి పోటీలలో చురుకుగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు.
కళాశాలలోని ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ద్వారా లాంచ్ ప్యాడ్ 1.0 పేరుతో నిర్వహించిన హ్యాకథాన్లో 35 బ ృందాలు పాల్గొనగా, విజేతలకు రానున్న రోజులలో నిర్వహించబోయే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశాలను అందిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ కె.



శ్రీచైతన్య మాట్లాడుతూ విద్యార్థులలోని ఆలోచనలకు పూర్తి రూపాన్ని అందించి, ఆచరణలోకి తీసుకురావడం హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులలోని స ృజనాత్మకత ఆలోచింపజేసే రీతిగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.
విద్యతో పాటు ఆధునిక సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను అలవర్చుకొని ఇటువంటి వినూత్న పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నూతన ఆవిష్కరణలను వెలికి తీయగలమని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. అటానమస్, న్యాక్ ఏం హోదా తమ భాధ్యతను మరింతగా పెంచాయని, అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరంలో జిల్లా



స్థాయి ఐడియాథాన్ నిర్వహించామని గుర్తు చేసారు. హ్యాకథాన్ రెండవ రోజున విజేతలను ప్రకటించి బహుమతులను అందజేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా? మురళీ మోహన్, పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, విభాగాధిపతులు డా? అమిత్ బింధాజ్, డా? చరణ్ సింగ్, డా? సుప్రియ, డా? స్ఫూర్తి, డా? పద్మావతి, డా? పి. రామకృష్ణ, యస్. నాగమణి, డాఎం జి. ప్రభాకర్, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా కొనసాగుతున్న సదర్ లాల్ ప్రచారం

### విజయం వైపు పయనం

**టీ మీడియా, డిసెంబర్ 9 , అశ్వాపురం :** మేజర్ పంచాయతీ అయిన అశ్వాపురం గ్రామంలో ఫుట్ బాల్ గుర్తు బనోత్ సదర్ లాల్ జోరుగా ప్రచారం కొనసాగించారు అశ్వాపురం గ్రామంలో పెద్ద ఎత్తున ఫుట్ బాల్ గుర్తుకే ఓటు వేయాలి అంటూ నినాదాలు ఇస్తూ సర్పంచ్ అభ్యర్థిని కచ్చితంగా గెలుచుకోవాలని, స్వతంత్రముగా నిర?యాలు తీసుకోగల అనుభవజ్ఞుడు, అధికార పార్టీ నుండి గ్రామాభి వ ృద్ధికి నిధులు తేగలిగిన సమర్థుడు, విద్యావంతుడు కార్మిక రాజకీయాలలో తలపండిన నేత, కనిపించిన ప్రతి ఒక్కరినీ అక్క,చెల్లీ , అన్న, తమ్ముడు,బాబాయ్ అని ఆత్మీయంగా పలకరించే వ్యక్తిత్వం గల సదర్ లాల్ ని గెలిపించాలని ప్రచారం కొనసాగించారు. అధికార పార్టీ అభ్యర్థి అయినందున నిధులు వెల్లువగా తేగలనని, తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ మరియు గ ృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసన సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు డి సి సి బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య గారి ఆదేశాలతో గ్రామ అభివ ృద్ధికి తన వంతు క ృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రలోభాలకు లొంగొద్దని పనిచేసే నాయకుడిని స్వార్థం లేని నాయకుడిని ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,వార్డు అభ్యర్థులు వేములపల్లి హషిత,కొమరం కౌసల్యగుర్రం త్రివేణి, నూకల లింగయ్య, సవలం అనిల్, నాయకులు వేములపల్లి రమేష్, షేక్ ఖధీర్,బూతం వెంకటేశ్వర్లు, తాడబోయిన వెంకటేశ్వర్లు, వలబోజు మురళీక ృష?, టీ డీ పి వాసు,ఇలాసాగరపు వరప్రసాద్, చుంచు ప్రదీప్ పాల్గొన్నారు.





## ప్రశ్నించ గలిగే అభ్యర్థిని గెలిపించండి

### -ఆర్జేసి కృష్ణ

**టి మీడియా,డిసెంబర్ 9,వైరా:**
ప్రజా సమస్యల పై ప్రభుత్వాలను ప్రశ్నించే సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల క ృష్ణ కోరారు. వైరా మండల పరిధిలోని రెబ్బవరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఐ (ఎం),జనసేన పార్టీల ఉమ్మడి సర్పంచ్ అభ్యర్థిని గా పోటీ చేస్తున్న మెండెం రాములమ్మ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన మంగళవారం గ్రామంలో విస్త ృత ప్రచారం నిర్వహించారు.ఈ సందఠరేగా క ృష? మాట్లాడుతూ మున్నూరు కాపులకు బి ఆర్ ఎస్ హయాంలోనే న్యాయం జరిగిందన్నారు.ఆ కులస్తులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించడంతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు గా,పార్టీ బాధ్యులుగా నియమించిన కేసీఆర్ వారిని సముచితంగా గౌరవించారన్నారు.అదేవిధంగా కోకాపేట లో స్థలాన్ని కూడా కేటాయించారని తెలిపారు.బి సి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్ దానిని పూర్తిగా విస్మరించిదని ఆరోపించారు.రాములమ్మ కుమారుడు ఇప్పటికే వార్డు మెంబర్ గా ప్రజాసేవలో వున్నారని,అదే కుటుంబం నుంచి సర్పంచ్ గా పోటీ చేస్తున్న రాములమ్మ ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత సేవ చేస్తారన్నారు. పాలకులను, అధికారులను ప్రశ్నించే తత్వం కలిగిన ఆమెను గెలిపించి గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం )వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,నాయకులు రాంబాబు,బిఆర్ఎస్ నాయకులు కట్టా క ృషా?ర్జునరావు,విశ్వేశ్వర రావు లతో పాటు పలువురు జనసే న నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### -తుంబూరు దయాకర్‌రెడ్డి

**టి మీడియా,డిసెంబర్ 9,తిరుమలాయపాలెం :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని, గ్రామాలను ప్రగతిపథంలో నడిపించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని వెదుళ్లచెర్వు, బాలాజీనగర్ తండా పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందఠరేగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... వెదుళ్లచెర్వులో సీపీఐ(ఎంఎల్) మద్దతుతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాలె ఈరమ్మను, బాలాజీనగర్ తండాలో కాంగ్రెస్ అభ్యర్థి రమావత్ రమణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేత ృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివ ృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని ఆయన తెలిపారు. పేదలకు ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేసి చూపించిందని దయాకర్‌రెడ్డి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందన్నారు. ఈ సంక్షేమ పథకాలు కేవలం మాటలు కావు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న హామీలు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామక ృష?, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ పాల్గొన్నారు.

